శ్రీ దీన కల్పద్రుమ శతకము

13079

శ్రీ లలితాదేవ్యై నమః

Sri Dinakalpadruma Satakamu.

శ్రీ దీనకల్పద్రుమ శతకము.

శ్రీమన్మద్దాలవిద్వదాస్థానకవి

బ్రహ్మశ్రీ గాదేపల్లి వీరరాఘవశాస్త్రికృతం

మార్కాపురం తాలూకా కొలుకుల కాపురస్థులు

శ్రీమాచర్ల కోటిలింగయ్య, శేషయ్య శ్రేష్ఠులు [illegible]

నరసరావుపేట

రాజ్యలక్ష్మీ ముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రకటింపబడినది

1934.

రిజష్టరు కాపీరైటు.]

వెల 0-2-0

ప్రకాశక ప్రశంస

సీ॥ శ్రీమోక్షలక్ష్మిని ♦ క్షీరపారావార
తుహినాంశునిగ ప్రా ♦ దుర్భవించి
మారాష్ట్రపురసీమ ♦ మహిత వైశ్యసమాజ
విఖ్యాతగానుండి ♦ వినుతిగాంచి
తానున్న సంపత్తి ♦ తగు సద్గుణాళితో
విభవము హెచ్చగ్రస్తి ♦ విస్తృతంగ
బహుముద్రికల నేక ♦ పుస్తకంబుల ప్రోవుల
ప్రతిష్ఠించి ధనమ ♦ దాన మొసగ

గీ॥ గొప్ప సేతువులను గట్టి ♦ కోవెలలను
పెండ్లి పేరంటములకును ♦ విత్త మొసగ
శ్రేష్ఠికులమాన విఖ్యాతి ♦ చెందెనేరు
నగరి భక్తి మొక్కలి ♦ మేరువై॥

ఉ॥ ఆయ్యన ఘూతర్మునకు శుభవు ♦ ... విలసిల్లిన మేటి కోటివీ
రయ్యయు గురుదయాఖ్యుడన ♦ ఘూత్మడు శేషయ రామభక్తిమై
నయ్యన సన్మరమ్మని మ ♦ నీషులు మెచ్చగ వ్రాయజేయ నే
నియ్యది వ్రాసి శ్రీరఘుకు ♦ లేశ్వరపూజకొసంగ గల్గితిన్॥

ఇట్లు

గాడేపల్లి వీరరాఘవశాస్త్రి.

శ్రీ

క॥ భక్తిరసభరితముగుచుఁ
ముక్తికిదానకముసగుచు ♦ మోక్షఫలకా
సక్తినిడుశతకమిది యను
రక్తినినామదికి నొసఁగె ♦ రాఘవశాస్త్రీ॥ 1

చ॥ భదిరిసువర్ణమై; రసవిపాకసము ♦ దగ్రిమునైనిరంతరా
త్యుదరిఫలోన్ముఖస్థితుల ♦ శోభిలుసత్పుమనోభిరామమై
తదరిచనాపరికాంచ పరి ♦ తఃపరివేష్టితమైనదీసక
ల్పమరివృమున్మనోరథములన్ ♦ సముకొరిచెరాఘవాభిదా॥ 2

శా॥ ఆలోచించి గదించు సత్కవుల ప ♦ ద్యశ్రేణికన్నన్ రసా
వాలంబై పదభావపూరితము నై ♦ వ్యక్తిలనాక్షస్థితిన్
యేలోపంబును లేక నిర్లోకటిరాం ♦ దేరోజలన్ వ్రాయు నీ
లీలాకల్పన లేరికబ్బు? కవిరా ♦ డ్విహృద్యవాచావనీ॥ 3

శా॥ దేశాధీశ సభాంతరాళముల కే ♦ గ్రిన్ జెందుచున్ బాండితీ
వైశారద్యము మీర కావ్యరచనా ♦ పారీణతన్ జూపుచున్
శ్రీశామూల్యదయన్ గవిత్వజయుల ♦ ట్కీన్నాంచి సర్వేఖమా
యాశీర్వాదముచేత రాఘవకవీం ♦ ద్రా! మిత్రమూడావనీ॥ 4

క॥ గురువా! ఘాంతుభాన్వయ
శరధిసుధాంశువు స్పృశింపఁ ♦ శాస్త్రీయుపాస్యం
బరయగలతితాపదము
ర్వరకవినె ♦ పేర రాఘవశాస్త్రీ॥ 5

ఇట్లు:
కవిమిత్రుండు ఉప్పల పిచ్చయ్యశాస్త్రీ

పణ్డితాభిప్రాయము.

శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః

యోగ్యతాపత్రిక.

శ్లో॥ అర్థాలఙ్కృతి చారుభావపటలీద్రాక్షావినిర్యద్రసా
స్ఫూర్త్యా సన్దృగ్భితసత్కవీశమనసాం వాచాతురం త్వామహమ్।
భో భో రాఘవసత్కవీన్ద్ర విలసద్గద్యాలదాక్షసభా।
మధ్యే స్వస్త్రిలుఠిద్వ్రజేభహరిత్వం ప్రేక్ష్య ధన్యోఽభవమ్॥

శ్లో॥ చఞ్చత్సద్గవిపాలతా సుమహతీభాసప్రవాళాఞ్చితా
నానారూపసుకల్పనాప్రవిలసత్పుష్పావళీమణ్డితా।
సిక్తాదిస్వరసేన రాఘవకవిన్ద్రాస్యాలవాలోద్గతా।
చానన్దాఖ్యమహాఫలాని దిశతాత్త్వద్వాక్కవిభ్యస్సతా॥

శ్లో॥ ధన్యా రాజసభా భవత్సుకవితాకన్యాసమాలోకనా।
ద్ధన్యాస్సత్కృతిసాహదాశ్చ విబుధాస్సన్తోషపూర్ణాన్తరాః
ధన్యస్త్వం శఠదనుగ్రహేణ సహితో రాజ్ఞా హి సమ్భావితః।
స్వచ్ఛ్రీ రాఘవసత్కవీశ నగదాం జవేశాలోకేశితమ్॥

శ్లో॥ వినయనయదయార్ద్రో విశ్వసన్తోషదాంస్తా।
విబుధజనమహాశీర్వాదమాకాంక్షమాణః
హిమగిరితనుజాఙ్ఘ్రిద్వన్ద్వదివ్యప్రసాదా।
త్త్వయమతులబుద్ధిమ్ప్రాప్నుయాద్రాఘవార్యమ్॥

శ్లో॥ గోపాలపేటసంస్థాన । కవినా పత్రికామయా।
లిఖితా రామచన్ద్రేణ । శ్రీసైమ్యయాదియజ్వనే॥

శ్రీరస్తు

—శివమస్త్వాయోగాత్ :—

ఇతి కవయితా
తెల్కపల్లి రామచన్ద్రశాస్త్రీ,
అభినవకాళిదాసాదిబిరుదాఙ్కితః,
గోపాలపేటసంస్థానాన్తర్గత
రాజాపురగ్రామవాసీ
సహృదయకృపాభిలాషీ.

ఆఙ్గీరసనామసంవత్సర
ఫాల్గుణశుక్లసప్తమీ
భృగువాసరః

శ్రీ లలితాయై నమః

దీనకల్పద్రుమ శతకము

ప్రారంభము.

రాజీవ భవాది సర్వసురసం ♦ సేవ్యుండవై సంచిత
ప్రారబ్ధాత్మక జీవకోటులకిలన్ ♦ బ్రత్యక్ష దైవంబవై
ఘోరాపత్పటలాంధకార రవివై ♦ గూర్చున్న నీపూజకై
ప్రారంభించితిభక్తి పూర్వముగ ♦ రామా! దీనకల్పద్రుమా! 1

మ॥ దయజూపన్ గలదాతవంటి మునునా ♦ తప్పెన్నరాదంటినా
శ్రేయమింకెక్కడగానసంటి నెపుగన్ ♦ జాలించుకోనంటినా
పయి దాక్షిణ్యముజూపి కోరికల దీ ♦ ర్పన్ వేడుకొంటిన్ మరే
మయినన్ బాధమువీడనంటినిను రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 2

శా॥ తప్పుల్ జేసిన నన్ క్షమించవలె లేదా ♦ యెప్పుడే జేసినన్
మెప్పున్ గాంచి యనుగ్రహించవలెనె ♦ విప్రున్ పిడిమాకిట్టి పెన్
ముప్పుల్ గూర్చిన లాభమున్నదియె సం ♦ పూర్ణానురాగంబుతో
నప్పా! నాప్పునిబ్రోవగా మనవి ♦ రామా! దీనకల్పద్రుమా॥ 3

శా॥ చూడన్ జుట్టము మ్రొక్కుదైవ మెచటన్ ♦ జూపట్టకున్నట్టియీ
పాడున్ మానవజాతిలో దమదయా ♦ పారప్రభావంబునన్
గ్రీడానిర్జిత పాకశాసనులు మ ♦ న్నీలున్న వారన్నమా
టాడన్ జెల్లునె నీదయా దృతికి ♦ రామా! దీనకల్పద్రుమా॥ 4

మ॥ పదముల్ వీడగలేను యేఘనుల నేన్ ♦ బ్రార్థింపగాబోను దు
ర్మదముల్ జేరగ నేను నీహితుల దూ ♦ రన్ రాను యేమాత్రమూ
వదలన్ సుక్కేడు వాడగా నెటులచే ♦ పట్టన్ గటాక్షించెదో
యదినీభారమునిర్వహింపవలె రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 5

శా॥ శ్రీ సీతామణి వామభాగమున నిన్ ♦ సేవింపత్వత్సేవనా
భ్యాసంబేసదమున్నుచు లక్ష్మణుడు ♦ పార్శ్వంబందుఁగొల్వుండవి
శ్వాసంబొప్పగ మర్కటేశ్వరులు కన్ ♦ సన్నన్ మెలంగన్ సదా
మాసంరక్షణ సేయుగామనవి ♦ రామా! దీనకల్పద్రుమా! 6

మ॥ తనువున్ నొవ్వగ జేయగాదగిన య ♦ త్నంబేమియున్ లేదు నీ
ధనువున్ దాల్చి రణంబొనర్చు పని సం ♦ దర్శింపగా లేదు నీ
మనమందించుక భక్తుడంచుఁ దలపన్ ♦ మాకోర్కెలీడేరునో
ముఘు వంశాంబుధిసన్న్యశీతకర రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 7

శా॥ తనువా! నీలపయోద సన్నిభము కాం♦తారత్నమా నుంత్నకాం
తి నితాంతంబుగఁ దాల్చు కోర్కిమ్మెరుఁగుసం♦దీపించుమాంద్యద్దయా
జనితానంద రసప్రవాహములు వ ♦ ర్షంబుల్ భవద్భక్తుల
సనతాపాగ్నుల నార్పగామనవి ♦ రామా! దీనకల్పద్రుమా॥ 8

మ॥ సరసన్ జేరిన శత్రుసోదరు పటుల ♦ సంరతిన్ గాపించిన
చరణాంశే శరణంబుగా గొనసయా ♦ నామీరి రక్షించియే
దరితే కాశ్రయమునుంచు వేమనిబరిన్ ♦ ధన్యాత్మగావించుని
• స్మరణాంజేశరణంబుజీవులకు రా ♦ మా!దీనకల్పద్రుమా॥ 9

మ॥ నినుయజ్ఞార్థము వేడలేదు పగవా ♦ నిన్ దాన్ముఁ బ్రార్థింపతే
ద నిమిత్తంబుగ జన్నుబాలకునకై ♦ యత్నింపలేదింతకున్
ముని శార్దూలుల కందరాని త్రిజగ ♦ న్మోహప్రదంబైన నీ
మనవం బెప్పుడుగూర్పగామనవి రా ♦ మా! దీనకల్పద్రుమా 10

మ॥ వనధిన్ గట్టెడు వేళభక్తమెయిసే ♦ వల్ జేయగా నెంచి పా
వన తీర్థంబుల ముగ్గి యాయిసుకలో ♦ పల్మారు పొర్లాడి తె-
చ్చిన మృత్తున్ గనిసంతసించి యుడుతన్ ♦ జేపట్టి రక్షించు నీ
యనుకంపాతిశయంబు నెంచెదను రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 11

మ॥ ద్రుహిణాసాది తదుర్వరోదయన ♦ రాదుల్ రావణాదుల్ మహా
గ్రహులై జుట్టిన సంచలింపక ధను ♦ ర్దండ ప్రకాండంబులన్
స్పృహణీయుల్గ ఘటించి మేటివగుచున్ ♦ సీతాసతిన్గొన్న నీ
మహిమం బెంతని సన్నుతించెదను రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 12

మ॥ అరవిందాసన వాసవాద్యమరలో ♦ కాగ్రేసరోద్యచ్ఛిరో
పరివిభ్రాజదసూనరత్నకిరణ ♦ ప్రాచుర్యమైనట్టి నీ
చరణంబే శరణంబుగాఁగొనిన నన్ ♦ సాకంగ వెన్దియుదే
మరియింకెవ్వరు మాకు తారకము రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 13

శా॥ ముక్తుల్ గ్రేవల సందడింపరిపులే ♦ మూలన్ జోరన్ రాని నీ
శక్తిస్థానము వీడి మూఢులకు నా ♦ స్థానంబు నొచ్చోటనా
సక్తిన్ దారకమై జనించితివి నీ ♦ చందంబు వీక్షింప సు
వ్యక్తంబైన దనాథ రక్షణము ♦ రామా! దీనకల్పద్రుమా॥ 14

శా॥ వైకుంఠంబును పాడుపెట్టి సురసే ♦ వ్యంబైన క్షీరాబ్ధివా
సాకాంక్షన్ మరలించి పావనము నీ ♦ శాంతఃప్రవేశంబుమై
పోకన్ జేయక రామమూర్తివగుచున్ ♦ సూర్యాన్వయంబందున
ద్రాకల్ మాని జనించుటచ్చెరువు ♦ రామాదీనకల్పద్రుమా॥ 15

శా॥ సాకేతంబె భవన్నికేతనముగా ♦ సౌమిత్రియే భ్రాతగా
నా కౌసల్యయె మాతగా, జనకక ♦ న్యారత్నమే నాతిగా।
వాకోఁజూచు చరిత్రగానము ♦ పరబ్రహ్మంబవీపంచునే।
నాకల్పంబు వచింతు నెంతు నిను ♦ రామా! దీనకల్పద్రుమా॥ 16

మ॥ దయయేమారె, పరోపకారమనకాం ♦ తారంబులన్ దూరె వి
ద్యయనన్ వెల్వెలవారె, భక్తియసనా ♦ దారెన్ దురాచారముల్।
పయికే తేరె; కవిప్రభావమననా ♦ పన్ జూడుమీవైన వి।
స్మయమైదోచిన దేమిమార్గమిక రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 17

శా॥ రాయన్నంతనె పాతకప్రతతి ఘోరం ♦ జారిపోవున్ వడిన్।
డాయన్ రానటుచేయగా దలచి ♦ దార్ఢ్యంబౌ కవాటంబునా।
మాయంజాలిన యీ మవర్ణమనయం ♦ బున్ గూర్చె నీ నామమై।
మాయం ముంచెడి పాపముల్ దలుచు ♦ రామా! దీనకల్పద్రుమా। 18

మ॥ కపిభక్తాగ్రణి, బోయవాని ♦ శిలయున్ కన్యావతంసంబు పా।
పపు భూమీశవినాశి సాత్త్వికుడుగ ♦ ర్వాగ్రంధి యాకంధిని।
ర్వపుపీఠిగ నీదయామహిమచే ♦ వాటిల్లెనీ నిత్య స।
త్యపటిష్ఠత్వము నెన్నగాదరమె రా ♦ మా దీనకల్పద్రుమా॥ 18

మ॥ నినుప్రార్థించిన సేవకావళికి రా ♦ నేరావి కేకష్టముల్।
నినుసేవింపనిదుర్జనావళికిపో ♦ నేపోవి కేదుర్వ్యథల్।
కరులారన్ గనుచుండియున్ ♦ బోరపడంగానేల నీలీలలన్।
మన సారన్ దలపోయుమన్ మనుచు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 20

శా॥ కాలుండెవ్వడు నీదుభక్తవితతిన్ ♦ కంపింపజేయన్ మహా
కాలుండెవ్వడు నీదు కింకరుల దా ♦ కెన్ బాపు చేయుంచు వీ
మోప్రిలం నిల్చు ... శాఖ్యహనుమ ♦ న్ముఖ్యుల్ చిరంజీవులై
మాలో దైన్యము బాపబాలరొకో ♦ రామా! దీనకల్పద్రుమా॥ 21

మ॥ పలుమారీవిధి ప్రార్థనల్ సలుపగా ♦ పాలింపరా వేమినా
పలుకుల్ వీనుల జేర్పవేమి జనులన్ ♦ పాలింపవా యేమి సా
గిలి మ్రొక్కన్ దయరాదిదేమి యిదియే ♦ కీర్తేమి భావత్కని
ర్మలకారుణ్యము జూపగా మనవి రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 22

శా॥ విశ్వామిత్రనుతప్రభావ, రణప్ర ♦ ద్వీవిద్విషద్దైత్యరా।
ణ్ణిశ్వాసాపహృతిప్రవీణదృశధ ♦ న్వీభూమిపాలాగ్రణీ।
శశ్వత్కీర్తివిలాసినీధవళిత ♦ క్ష్మామండలా, దేవ; స।
ప్తాశ్వోద్యత్కులవార్ధిశీతకర ♦ రామా! దీనకల్పద్రుమా॥ 23

శా॥ పాలుంగారు కపోలభాగములతో ♦ భాసిల్లు నెమ్మోముపై
వ్రేలాడంగల చిన్నకూఁకటులతో ♦ విందైనకందోయితో
త్రైలోక్యస్తుత యజ్ఞరక్షణమునకో ♦ దండంబుతో, తమ్మునితో
నాలోచింపక వెళ్ళుటకర్జము ♦ రామా! దీనకల్పద్రుమా॥ 24

శా॥ ఘోరాకారపు, దాటకిం గని దయా ♦ కూపారభావంబుతో
నాతీమాత్రముగా దలంచితివెయ ♦ న్యాయమ్ము, నక్తంచరా
కారాదర్శననాదియుక్తియని వే ♦ గఁగూల్చ నీధైర్యము
య్యారే! వర్ణన సేయగాదరము ♦ రామా! దీనకల్పద్రుమా॥ 25

మ॥ తననాథుం దెగటార్చితివ మునగం ♦ తారామహాదేవిద
ర్శనమాత్రంబున నిన్నవాచ్యముదూ ♦ రం సాత్వికంబూనిరో
కనిమేషంబున దత్వబోధమొరుగం ♦ గా జేసినీదాసినై
మనుమార్గంబెరిగించినావుగద రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 26

శా॥ విశ్వామిత్రుడొనర్చుయాగమునకై ♦ విఘ్నంబుగావింపగా
విశ్వాతీతపరాక్రమంబుగొనుచుం ♦ వెంచేయురాకాసులం
విశ్వాసంబెడలంగనీకడచి [illegible] ♦ [illegible]ర్తిగన్నట్టిన
ప్రాశ్వప్రస్తవనీయ కీర్తియుత రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 27

మ॥ హాతుడైనట్టిజటాయుమూర్తిగనితి ♦ ర్యగ్జాతితో నేమియుం
మతితో జూడక పారలౌకికక్రి ♦ యం తన్త్రస్వతంత్రంబులు
న్నతిగావించిన నీచరిత్రమునువి ♦ న్నం గన్న నీసన్నిధిం
మతభేదంబులు లేమి స్పష్టమగు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 28

మ॥ సయిదోడివును భార్యధర్మమునకై ♦ చాపాయుధోపేతుడై
భయదారణ్యములోన జేరినను ♦ సద్భావంబునాహించుచుం
బయినం బోయెడుపక్షులుం మృగములుం ♦ బ్రాణాలనేనియ్యతా
మయిసాయంబొనరించిరౌను రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 29

మ॥ అతసీపుష్ప సమానదేహలతతో ♦ నాజానుబాహాద్వయో
ద్ధృతకోదండ శరప్రకాండములతో ♦ దివ్యోరువక్షంబుతో
శతపత్రంబులబోలునేత్రములతో ♦ సౌమిత్రితో సీతతో
నతిలోకంబయితో చెనీహరుప్ర రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 30

మ॥ తమనామంబుననున్న పెంపు మహిమ ♦ చిత్తమ్మునందుగుర్తింపగ్రం
దముగావ్రాసిన బోయయేయెఱుగగా ♦ దాశరథీయనీశుచేత స
త్యముగుర్తించుట సంశయాస్పదమటహా ♦ నిన్నుగుర్తింపగా
మముబోంట్లెంతటివారలీధరణిని రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 31

మ॥ తమకోపాగ్నికి తానెసూటియగుయే ♦ దాపేగగాలేనికా
కము సీతాపతి, కావుకావుమనుచు ♦ తక్కష్టంబుగుర్తించి గో
కముమెచ్చన్ హితవాచరించిన భవ ♦ ద్దానానురాగంబునన్
మమకారంబునుతింపగాదరమె రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 32

మ॥ పాదకంటకబ్రియపజ్జరోత్తిగలి ♦ తమ్ముంగురక్కాలోతస
మ్ముదలీలన్ బ్రియభూషణంబులనుసి ♦ మోర్లిన్ విరాధాదిన
ర్మదరక్షోగణకంఠనాద మనగన్ మాద ♦ స్మితాననప్పగా
నదవేంచేసి ముదంబడంచితివిరా ♦ మా! దీనకల్పద్రుమా॥ 33

మ॥ అలసాకేతపురిన్ వసించినమహా ♦ హ్లాదంబుగాకోసుకో
ర్కెలుచేకూర్చుటకష్టసాధ్యమనియు ♦ ర్వీదక్రమస్యంబునన్
గలయీకోల్కల భక్తశేఖరులనా ♦ కన్ జేరియున్నావవే
యలఘుప్రాభవసత్కృపాభరణరా ♦ మా దీనకల్పద్రుమా॥ 34

మ॥ ధన్యంజేసితివానిపాదపతినన్ ♦ తాత్పర్యమున్ నమ్మిసౌ
జన్యంబిచ్చితివల్లబోయకనువా ♦ చాసూక్తినాలించినే
నన్యస్తాఖిలసత్యకృత్యుడనునై ♦ సాధించితిన్ నిన్ను న
న్నన్యాయంబునుసేయజూడకుము రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 35

మ॥ నవసంరక్షణమేమిజేసితివొ పా ♦ షాణంబు నేనాతిగా
నవలీలన్ ఘటియించుటెంతనిజమో ♦ యాకాశమున్ బ్రోచుని
వ్యవహారంబున నెంతసత్యమొ యమున్ ♦ బాలించినన్ సిక్కమం
చవనీచక్రమునమ్మునీకథలు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 36

మ॥ అనుకోరానిపరాభవంబిడిసని ♦ త్యద్రోహితమ్మొందునో
యినవంశాంబుధిచంద్ర నీవుగతిన ♦ న్నేలన్ గటాక్షింపవే
యనసాన్నిధ్యమొసంగిబ్రోవవకో ♦ నేనాజన్మభక్తుండన
న్ననుమానించెదవేమిన్యాయమిది రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 37

మ॥ వనధిన్ దాటి, నిశాటవర్గములగ ♦ ర్వంబూడ్చి లంకాపురిన్
దనవాలాగ్నులగాల్చి భూతనయసం ♦ తాపంబుబోకాడ్చక్రొ
త్తనిసృష్టించితివెంకమానవులనా ♦ ర్తిన్ బాపిరక్షించుటెం
తనికన్నూర్పంటివనుగ్రహింపవలె రా ♦ మా! దీనకల్పద్రుమా 38

మ॥ పగతుండైన త్రిలోకకంటకుడున ♦ ర్వాభవంబునన్ లంకలో
మొగసాలన్ వనమందురక్కసులలో ♦ మున్నుంచ త్వన్నామమున్
నిగమోపాస్తిసజీవముల్ గలిపివా ♦ నిన్ దున్మింపగాజేసియో
మగనాలెన్నికకెక్కెనిసతియొ రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 39

శా॥ సీతాదేవి యొకర్తుశంకరుడుతా ♦ శ్రీమంతిసిరత్నమున్
చేతఃప్రీతిగ నంజనీతనయుడున్ ♦ (శ్రీ)రామనామామృత
స్వాతంత్ర్యంబును గాంచి ధ్యానపరులై ♦ చాటించుచున్నారుమా
కాంతారార్క భవన్మహామహిమ ♦ రామా! దీనకల్పద్రుమా॥ 41

శా॥ దాసుండొక్కడు మున్ను భద్రగిరిలో ♦ త్వన్నామపారాయణ
వ్యాసంగంబున గుళ్ళుగోపురములున్ ♦ గట్టించి భావత్కదీ
క్షాసేవామహముల్ ఘటించికద మో ♦ క్షంబందె నీనామము
ధ్యాసంబైన నరుండు ముక్తుడగు ♦ రామా! దీనకల్పద్రుమా॥ 40

మ॥ అతివేలంబగు నీదయామహిమనే ♦ అర్జించి సాధించి స
ర్వతపశ్శాలులకుం గిరీటమయి వి ♦ శ్వామిత్రుఁ డాబ్రహ్మనే
ప్రతిసృష్టింపఁగ నేర్చినాఁడనిన నీ ♦ భక్తిప్రభావంబులం
మతిగుర్తింపఁగ నెట్లుసాధ్యమగు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 42

మ॥ అవిముక్తంబున పార్వతీశ్వరుఁడు ని ♦ త్యంబీభవన్నామమై
భవముం ద్రెంచి జపించి తారకమయు ♦ బ్రహ్మోపదేశంబు మా
నవసంఘంబుల కెల్లజీవులకు సం ♦ ధానించుచున్నాఁడు ని
న్నవలోకించి భజించ నేమికొద రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 43

శా॥ శ్రీరామా యనుమూఁడు వర్ణములతో ♦ సిద్ధించనీనామమే
ఘోరాఘంబులనైన ద్రుంచుటకునై ♦ కూర్చున్న దీనాలుకో
పేరేదయిన వచింపనున్నదయినన్ ♦ పెంపొందతే కెల్లరిం
దారా! గాసిలుచుందు రెందులకొ ♦ రామా! దీనకల్పద్రుమా॥ 44

మ॥ కలకాలంబున నాద్యవిద్యతమతో ♦ కన్నన్న వర్తించు నె
చ్చెలిసద్గ్రస్థితులున్ వినాశనముద ♦ త్స్నేహప్రభావంబులీ
చెలువంబీవుపరిత్యజించుటయెవి ♦ శ్చేయాత్మవిజ్ఞానగ
ర్మ్మలమోక్షస్థితిజీవకోటులకు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 45

శా॥ శ్రీయోషిత్కమనీయవిగ్రహుఁడవై ♦ జేజేలలోఁ బ్రోక్కినై
మాయామోహితసర్వభూతతతివై ♦ మంత్రార్థభూతుండవై
యాయోగీశ్వరగమ్యమానసుఁడవై ♦ యాపూర్ణచిద్రూపివై
మాయం దెప్పుడనుగ్రహింపవలె ♦ రామా! దీనకల్పద్రుమా॥ 46

మ॥ అరిషడ్వర్గమటన్న తస్కరులజ్ఞా ♦ నామూల్యచౌర్యక్రియా
చరణాంబంతకు హీనభావమునని ♦ సాయంబుతో నేకదా
పరిపూర్ణత్వమువీడి ఖండమగుచున్ ♦ బైనేమియున్ లేక యే
మఱిపాటున్ గనుచుండె లోకతతి రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 47

మ॥ తెగతెంపేమియు లేనియూర్మ్ములక్రియన్ ♦ దీపించు నీయూర్మ్ములై
న్నగరానట్టి విపత్ప్రవాహమున నా ♦ నాజీవులన్ నెట్టివేన్
పగగావించుచునుండ, కేడవయా ♦ పంజూడవా! చూడవా
అగుపట్టన్ బ్రియతింపవెందులకొరా ♦ మా! దీనకల్పద్రుమా॥ 48

మ॥ సరయూతీరమయోధ్యసాధుహితశ ♦ శ్వత్సిద్ధమే నీకు మం
దిరమంచాశువభేద్యమార్యహితమెం ♦ దేబోనిసత్కల్పనా
చరణంబందిమహాకవీశ్వరులు నిన్ ♦ స్థాపించిరాత్మీయప
ద్యరసౌచిత్యము నంద దేస్థిరమురా ♦ మా! దీనకల్పద్రుమా॥ 49

ఉ॥ ఉదధుల్ నీరము లెండబాసినసమ ♦ స్తోర్వీధర శ్రేణిచూ
ర్ణదశంగాంచిన మిన్నువంగినసభో ♦ రత్నంబు నిర్యత్నమై
యొదగన్ గ్రిగ్గినగల్గుగాక దమని ♦ త్యోపాసకుల్ క్షీణమ
న్నది తా మొందక వెల్గుచుందురిలరా ♦ మా! దీనకల్పద్రుమా॥ 50

మ॥ క్షితికిన్ గంధము, నీటికిన్ రసమున ♦ గ్నిజ్యోతికిన్ రూపమం
చితసంస్పర్శ మామహాబలునకున్ ♦ శేకూర్చియాకాశమం
దతియత్నంబున శబ్దశక్తినిడినీవ ♦ ద్దానితో నైక్యమై
మతికేమాత్రము గోచరింపవెటురా ♦ మా! దీనకల్పద్రుమా॥ 51

మ॥ పనిగామీకుపురోహితుండయినయా ♦ బ్రహ్మర్షిమూర్ధన్యుడా
వనజాతాసనవాసవాద్యమర సర్వ ♦ ప్రాభవాధారప
ద్వనజద్వందుడు జగజ్జనగణప్రి ♦ స్తూయమానుండునై
యనయంబున్న వసిష్ఠమౌనిగద రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 52

శా॥ సత్తుల్ మూడు నివాద్యభూతములు ♦ చర్చల్ సేయమిన్నున్ నభ
స్వత్తుల్ ద్యత్తులు పిటికూడిక యెనీ ♦ సత్యస్వరూపంబు యీ
వృత్తాంతం బెరుగంగ లేకజడులై ♦ వేయాదుజన్మంబులు
న్మత్తప్రక్రియ నెత్తుచుండెదరు ♦ రామా! దీనకల్పద్రుమా॥ 53

మ॥ పదిశీర్షంబులతో దశాననునిజీ ♦ వంజేసితీవన్న నె
మ్మదిలోనమ్మికగల్గదింద్రియములు ♦ న్మాదించుచున్నైదెదునుం
బదినీశక్తినిగూల్చి లోకవితతిన్ ♦ బాలించుచున్నాడవి
య్యదిరామాయణతత్త్వమే మొకద రా ♦ మా!దీనకల్పద్రుమా॥54

మ॥ పరిణామంబయినట్టియీ జగమునీ ♦ వా; నీకునిరీతిగా
పరిణామంబులునున్నవా! యితరసం ♦ బంధంబుగానీజగ
త్పరిణామంబుఘటించెనా! యనుభవ ♦ ద్వ్యక్తాత్మసందేహసం
హరణంబీవెఘటింపగావలయురా ♦ మా!దీనకల్పద్రుమా॥ 55

శా॥ కర్మన్ జంతువుపుట్టుచచ్చుననివ ♦ క్కాణించుచున్నారహో
నిర్మానుష్యపువేళ నీవొకడవేనే ♦ నిల్చియున్నాడవే
కర్మన్ జేసితివేలపుట్టితివిని ♦ గాధేమనన్ నాకునీ
మర్మంబేమని వెల్లడించెదవొ ♦ రామా! దీనకల్పద్రుమా॥ 56

మ॥ అడిగెన్ సీతవనావలోకనమటం ♦ చానాడుకల్పించితీ
వడుగన్ జేయక నాము వేషగలడే ♦ యీరీతిగాకవ్వులన్
సుడిలోముంచుచుదేల్చుచుండుటయె ♦ నిశుద్ధాత్మనైజంబుమా
యడియాసేటికినీయధీనులము రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 57

మ॥ అలవాటుల్ దలకెక్కి మార్చుకొనలే ♦ కాదాటమేగానిగా
సిలమాకేటికి కర్మయెక్కుడిదినీ ♦ సృష్టిప్రభావంబులో
దలజూపెన్ శమియించుసందెయికచి ♦ త్రిభ్రింశమార్గంబులన్
దలుకన్ దాల్చకుదూరజేయకుము రా ♦ మా! దీనకల్పద్రుమా॥58

శా॥ లోకాతీతుడవీవనైనపుడునీ ♦ లోకాత్మవెట్లైతివో
కాకుత్స్థాన్వయరత్నమాయనినభ ♦ క్తశ్రేణీసందేహముల్
సాకల్యంబుగదీర్పదేశుడవై ♦ జంతూత్కరంబందునీ
వాకల్పంబువసింపగావలసె ♦ రామా! దీనకల్పద్రుమా॥ 59

శా॥ విద్యావిద్యలకీవయాశ్రయుడవై ♦ వెల్గొందియేకాశ్రియం
బాద్యంతంబులబిన్నధర్మములని ♦ య్యేఁగారణం బేమటఁ
విద్యావాదులకుఁ సదుత్తరములఁ ♦ వేనోళ్ళవాక్రుచ్చునీ
మాద్యద్విగ్రహమిందు, జేరవలె ♦ రామా! దీనకల్పద్రుమా॥ 60

మ॥ తొలగఁ నేరనివాడనూరుడిటసూ ♦ తుండాటనేవేళలఁ
దలుపే లేనిశ్రుతిస్వరూపహయమైయ ♦ ద్దానిపైయున్నదుఁ
నిలుచో నేరనికర్మసాక్షిరథియై ♦ నీయాజ్ఞనాకాశని
ర్మలఘుంటాపదమెక్కిచూచునటరా ♦ మా! దీనకల్పద్రుమా॥ 61

మ॥ మునులఁగాచితివేదయామహిమనో ♦ ముఁమర్కటస్వామిర
మ్మనిగాపాడితివేకృపామతినొ ♦ యాపంక్తికంఠానుజుఁ
గొనిరక్షించితివెట్టిప్రేమనో ♦ దయాకూపారతాదృగ్దయఁ
మనసారఁబరగింపునాపయినరా ♦ మా! దీనకల్పద్రుమా॥ 62

మ॥ ధనురారోపణయోపణంబిడినసీ ♦ తాదేవికైగాధినం
దనుఁడుఁదమ్ముఁడు సభ్యులక్కజపడఁ ♦ దచ్చాప మొక్కెత్తునఁ
గొనిసజ్యమ్మొనరింపగా విరుగుటఁ ♦ క్షోణీతనూజాతయ
ల్లనపాణిగ్రహణంబొనరించెనినురా ♦ మా! దీనకల్పద్రుమా॥ 63

మ॥ తులసీపత్రమ? బిల్వపున్దళను?సం ♦ తోషంబుప్రాపింపకో
మలమల్లీసుమమా; పయోరుహమనా ♦ మాన్యాక్షతశ్రేణులా
తలదాల్పంగనటంచుజూడకురసో ♦ త్రంసాచ్ఛవృత్తక్రియా
త్యలఘుప్రార్థన పద్యపుఁశతమురా ♦ మా! దీనకల్పద్రుమా॥ 64

శా॥ కోరఁ రాజ్యము, వైభవంబడుగనిఁ ♦ గోరాడనింకేమియుఁ
ధీరోదాత్తులుసిద్ధ్వికారులుతపో ♦ దేదీప్యమానుల్ సదా
వీరారాధననీకొనర్చినటుని ♦ ర్విఘ్నంబుగాభక్తిపెం
పారఁనిఁ భజియింపజేయుమిక ♦ రామా! దీనకల్పద్రుమా॥ 65

మ॥ అడుగన్ జిల్లరవేల్పులన్ దినిసీ ♦ వా యీవ్యానా కామ్యముల్
పడువాఁడై నటులియ్యఁగావలదనీ ♦ పాదంబు నేనమ్మితిన్
జడిమన్ వాపిసమస్తయోగిజన ♦ మోక్షస్థానపున్ బాటలో
నడుగుంచన్ సమనుగ్రహింపవలెరా ♦ మా! దీనకల్పద్రుమా॥ 66

శా॥ ఊరూరన్ విపరీతధర్మములు వి ♦ త్రోవ్యాపస్థులై మీరెయే
సారాచారులమానసాంబుజములన్ ♦ శాంతేశగోద్వృత్తులే
తేరన్ జొచ్చె మహాత్ములెందరిగిరో ♦ దిక్కేమి మాకీయప
స్మారం బేగతి చక్కఁబెట్టెదవు ♦ రామా! దీనకల్పద్రుమా॥ 67

మ॥ కరవై పోయెపరోపకారకృషి ప ♦ క్కాణింపరాదయ్యె వి
ద్వరదాక్షిణ్యము నైకమత్యమునగా ♦ వక్రోక్తి యయ్యెన్ గడున్
విరసంబయ్యెను పూర్వశీలశుభవ ♦ ద్విఖ్యాతభక్తావని
స్మరలేకెట్టులు గొల్తునో తెలియ రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 68

మ॥ భగవంతుండవటంచు నిన్నెరిగి సే ♦ వాయుక్తిమై చేతితో
సగమున్ దిన్న ఫలంబు నైకొనుమురు ♦ చ్యాబైన దీపండసన్
తగదంచాడక మెచ్చియాశబరి ♦ ధన్యన్ జేయు నీ ప్రేమమొం
దగుపట్టన్ గలదయ్య లోకమున రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 69

శా॥ సౌమిత్రిన్ బ్రతికింప ద్రోణగిరికై ♦ సామీరియే తేరని
సామర్థ్యంబఖిలంబు నాతఁ డిడన్ ♦ సర్వాంకషప్రజ్ఞమై
శ్రీమద్ద్రోణగిరీంద్రమున్ బెరికి తె ♦ చ్చెంగాక శక్యంబె స
ర్వామోదంబుగ తా నదెచ్చుటకు ♦ రామా! దీనకల్పద్రుమా॥ 70

మ॥ ఖలుడన్, క్రూరుడ దుష్టుడన్ జడుడదు ♦ ర్గర్వాంధుడన్ కామవి
హ్వాలుడన్ నీచుడ పామరుండ శఠుడన్ ♦ పాపాత్ముడన్ మత్తుడన్
దలతున్ నీపదసారసంబు లెదలో ♦ ధన్యాత్మ వేవేగ ని
ర్మలచేతస్కునిఁ జేసి బ్రోవఁగదెరా ♦ మా! దీనకల్పద్రుమా॥ 71

శా॥ నానారత్నవినూత్నకాంతివరమా ♦ న ప్రోజ్జ్వలత్సౌధసం
తానానంతవ నీవిచిత్రముల మో ♦ దంబిచ్చు లంకాపురిన్
దానంబిచ్చి విభీషణుం దనుపునీ ♦ దాతృత్వముం జూడ మా
కానందంబగురో త్రై చిత్తమున ♦ రామా! దీనకల్పద్రుమా॥ 72

మ॥ వనవాసంబున కీవు వెళ్ళుతరి నీ ♦ వామాంకమందున్న భూ
తనయారత్నము నెంతవద్దనిన పా ♦ ధర్మంబుం బాటించి సూ
ర్యుని వెంటన్ జనుఛాయపోల్కి దమ ♦ తోనుండన్ గటాక్షించితే
మనవచ్చున్ దను సత్యవాగ్రచన రా ♦ మా దీనకల్పద్రుమా॥ 73

శా॥ లోకోపద్రవకారి ఖండవయి స్వ ♦ ర్లోకేశముఖ్యామరా
నీకంబున్ సుడివెట్టు రావణుబలా ♦ నీకంబు లెక్కింపకే
చేకొమ్మిచ్చితివో విభీషణుయిదే ♦ సిద్ధించె లంకాపురీ
ప్రాకామ్యంబని యెంతసాహసము ♦ రామా! దీనకల్పద్రుమా॥ 74

శా॥ పాదోద్ధూతరజంబునాకశిల యే ♦ పద్మాక్షియయ్యెన్ గడున్
బిదన్ నేనిది కొయ్యనావ సతియై ♦ ప్రేమించినన్ సాకలే
నేదో వేడితి పాదముల్ గడిగి ♦ మిక్కిలితు నీ దాచు మ
ర్యాదన్ గూర్చు గుహుండు ధన్యుడిల ♦ రామా! దీనకల్పద్రుమా॥ 75

శా॥ సంసారాంబుధి నెల్లప్రాణుల తరిం ♦ చన్ జేయుగా నావమై
యంసంబిచ్చు జగన్నియంతవట ని ♦ న్నా పిన్న గంగానదిన్
పాంసుల్ దుల్చి తరింపజాలరెవరో ♦ ప్రార్థించెనంటద్దరే
హంసంబాడగ కాకినేర్పుటిది ♦ రామా! దీనకల్పద్రుమా॥ 76

శా॥ డాయన్ వచ్చు కురంగపోతమును ♦ పట్టన్ గోరు ప్రాణేశ్వరిన్
త్రోయంజాలక సీతగోన్న మిషదై ♦ త్యుద్రుంచయత్నించినా
వీయాధార్ధ్యము లోకమే మెరుగు నూ ♦ హింపంగ విస్పష్టమా
మాయాశంబర మీవెరుంగవా కో ♦ రామా! దీనకల్పద్రుమా॥ 77

శా॥ కాకిన్ గోత్రతులనెల్లబంట్లనుచుతన్ ♦ గాపాడి సూడైన పిన్
రాకాసిన్ శబరిన్ గుహున్ జిరకృపన్ ♦ రక్షించి చేపట్టిన
ట్లాకాలంపు భవచ్చరిత్రనుడువన్ ♦ హర్షించి నేడెట్టులో
మాకష్టంబుల దీర్పగామనవి రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 78

శా॥ పోసినట్టి సముద్రపై నొకశరం ♦ బున్ దూసి చాపాను సం
ధానం బేర్పడలక్ష్యశుద్ధిగనునిన్ ♦ దర్శించి తద్వార్ధిదే
వానన్ బ్రోవుమనాధరక్షణమునీ ♦ భారమ్మ్ము సుమ్మన్న నే
హానిన్ జేయక రక్షించితివి రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 79

శా॥ మారీచాదులజంపి భార్గవుని స ♦ న్మార్గంబు రోధింపి దో
స్సారున్ వాలిని వెళ్లనంపితి జగ ♦ జ్జంతూత్కరోపద్రవా
కారున్ రావణుప్రాణవాయువుల సా ♦ కల్యంబుగా దెంపిలో
కాదాధ్యున్ డపుగా నెసంగితివి రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 80

శా॥ భూభారాహరణార్థమై రవికులం ♦ బున్ సొచ్చి భూపుత్రికా
సౌభాగ్యప్రదపాణిసంకజసుఖ ♦ స్పర్శంబు గావించి దు
ర్లోభావిష్కృతదైత్యముష్కరుల సి ♦ ర్లోకంబుగా జేయుని
ష్క్షోభద్ధర్మమనన్యసౌలభము రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 81

శా॥ సేవల్ జేయునటంచునంజనిసుతున్ ♦ జేపట్టి సీతమ్మయే
త్రోవన్ బోయెనొ గాంచగాద్యమణి పు ♦ త్రున్ సాకియున్నావునీ
సేవాధర్మమెరుంగలేనిజడులన్ ♦ జేకొన్న నిష్కామక
ర్మావిర్భూతయశంబునీకె యు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 82

మ॥ జనిహేతుత్వముదాల్చుపంక్తిరథపూ ♦ జాసత్ఫలంబోవశి
ష్టుని ప్రారంభగురుత్వశక్తియొగరి ♦ ష్టుండైగాధేయుడి
చ్చిన శస్త్రాస్త్రబలంబొముక్తులతప ♦ స్సిద్ధార్థమోనిశ్చయ
మ్మనసజాలన్ ఫలియించె నెల్లెడల రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 83

మ॥ సరయూతీరమునన్ మనోహరవనీ ♦ చంద్రోపలాధిత్యకాం
తరసంతాన సుమప్రసేకపవనాసం ♦ దంబునన్ భూమిజా
సరసాలాపములాడు వేడ్కవిడిరక్ష ♦ శ్చక్రవకాటవీ
మరుభూముల్ దిరుగాడు తేమనుదు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 84

మ॥ పాగడన్ జాలిన యోగులన్ విడచినన్ ♦ పూజించు దేవౌఘమున్
మొగమేజూడక లోకకంటకజగ ♦ న్మార్గామరారాతులన్
రగులన్ జేసిరణోర్విబోకడచి చే ♦ రన్ దీయుచున్నట్టిది
వ్యగుణాలంకృతివేమిసేకరుణ రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 85

మ॥ హితులై కొందరు శత్రుభావముననీ ♦ హేతిన్ రణోర్వీస్థలిన్
హతులై కొందరుసర్వయోగిగణ వి ♦ త్యాకాంక్షమాణస్థలీ
స్థితులై వాక్పతిచంద్రశేఖరసునా ♦ సీరాదు లెంతయున్
మతశిద్ధాంతములియ్యజాలుదురు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 86

మ॥ క్రతుభుక్ స్తుత్యతరంగిణీజనకమై ♦ గంగాధరాబ్జాసనా
ర్చితమై దానబలీంద్రశీర్షమణియై ♦ శ్రీమద్విదేహావనీ
పతిసంక్షాళితమైనీపదము మ ♦ త్పాపనోదక్రియా
యతకీర్తిన్ విలసిల్లుగాకధర రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 87

మ॥ సకలామ్నాయశతంబసీతిలకమై ♦ పాతకౌదహల్యాసతీ
ప్రకటాఘౌఘనివృత్తిమార్గమయిదీ ♦ వ్యద్వ్యాసదూర్వాసయో
గికదంబస్తుతిగోచరంబయిన నీ ♦ క్రీడాపదోద్యద్రజ
శ్శ్లోకమున్ దుల్చుత భక్తకోటులకు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 88

మ॥ సుమనస్సంఘములైన నీదయకునై ♦ జోడించి కేల్దోయి మా
సములున్ వత్సరముల్ మహాయుగములా ♦ శాపాశముల్ దోసి స
ర్వము నీవంచుయజించుచుందురొ భవ ♦ ద్రిప్రదంబైనయా
మమకారంబును జూపగామనవి రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 89

మ॥ ప్రేముదంబొప్పెగ దాయహల్య శుచియై ♦ ప్రార్థించెగా భార్గవుం
డమితోత్సాహము గాంచెగా శబరి రా ♦ జ్యంబందె సుగ్రీవుడ
బ్రేముదాల్చెన్ గదమున్ విభీషణుడు నీ ♦ భద్రప్రదంబైనయా
మమకారంబును జూపగా మనవి రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 90

శా॥ శ్రీమద్భూమిసుతాప్రియాయను ♦ జగత్సాక్షీనుత రామాంజని
వామాక్షీసుతవత్సలా యదిపిష ♦ గ్వంద్యాయన సక్తించగా
గ్రామాముాల వినాశకాయ యనుమన్ ♦ గ్రామోహ్వులర్పింపగా
మామా నైష్య్యములూష్ప వెంపాలకు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 91

మ॥ జనకామోదకరంబునై హరధను ♦ ర్భాక్షి డంబై భప
ద్గుణసూత్రింబయి రాక్షసేశ్వర కన ♦ ద్దోర్దర్పనిర్మూలన
ప్రీణమై వాయుజ సాహసంబునకు జీ ♦ వంబై నీ పేర్మియప్పీ
మహీపీతమ్మ యనుగ్రహింపుముము రా ♦ మా! దీనకల్పద్రుమా 92

మ॥ అనుజుండై భరతుండు హితాచరణుండై ♦ యాతిథ్యసాధతమై
వినయుండై తగుసారి పార్శ్వరుడునై ♦ వేమాక్లుపన్యాసముల్
వినుచన్ గల్గిన సక్తుడై యుండెనే ♦ నీరాధిపీనుండునై
యపశంబుండిన లక్ష్మణుండలకు రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 93

శా॥ కోరన్ జూచినవారు వాడగని ♦ కుంతీంబు నందుండినన
పేరేమున్నది దాతకంచు ప్రకటిస్ ♦ విఖ్యాత భక్తప్రజా
ధారంబై హావణింపు వలుకులపుక్ ♦ సానంబుగా నిల్పిని
న్నారాధించినవారి నేలెడవె రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 94

శా॥ నాలోపంబులటున్న నెన్నతరమా ♦ నా! మిన్నలై యున్నవీ
కేలన్నన్ భవతారణౌషధివిర ♦ క్షింపన్ గిదేయంచు యే
పూలున్ బత్తిరిసీకొసంగ నెపుడున్ ♦ బూసంగ లేదింకన
న్నాలోచింపక నేమి బ్రోచెదవొ రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 95

మ॥ పదముల్ పట్టిన యంజనీతనయుఁడున్ ♦ ప్రార్థించి ప్రార్థించి బ
ల్లిసన్మైత్రియుండిన యావిభీషణుఁడు నీ ♦ లీలావతారంబుతో
సదృశంబే యగలేక నిల్చిరిక నే ♦ నా! నిన్ను సాధింతున
న్నది సందేహము నీయనుగ్రహమయెనఁగ రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 96

మ॥ కనులన్ మూసిన పిచ్చివాఁడ సతము న్ ♦ కల్యాణ రూపంబునా
మనమందెంతొ దొలంగకుండుటకు పే ♦ ర్మంజూపుమా మాత్రమీ
మనినాస్తైర్యమునందు నీపగాధవనమునాంతన్ బూని పెన్ బూని పెన్ భక్తిమై
మనసారన్ నిను గొల్వ నేర్చెదను రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 97

మ॥ భయభక్తుల్ చెలువార నీశతకమున్ ♦ వ్రాయించి యర్పించినీ
దయకై కేల్గవమోడ్చి వేడుకొను శ్రీ ♦ ధ్యాయుక్తులన్ గోటినీ
రయమున్ గురుద్వేష శేషయాధిధుల నీ ♦ ర్ఘాయుష్యసంతాన స
త్సౌఖ్యంబుతో వైభవలీల నేలవలె రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 98

శా॥ భక్తిశ్రద్ధలదాల్చి యీశతకమే ♦ భక్తుండు పారాయణా
సక్తిన్ దాపఠియించినన్ కలుషముల్ ♦ శాంతించి సంసార ని
ర్ముక్తుండై స్పృహిగాద్యనుగ్రగణనా ♦ రోహించు మోక్షంబును
వ్యక్తంబౌ నటు సేయఁగా మనవి రా ♦ మా! దీనకల్పద్రుమా॥ 99

మ॥ శతపద్యార్చన నొక్కపూసికగ నే ♦ సాగించి చేకూర్చి భూ
పతి మూర్ధన్యుఁడవైన నీచరణ సే ♦ వాయుక్తి కేఁగొంగితిన్
క్షితి సంపద్గృహిణీ సుతాప్తకవితా ♦ సీమంతినీ సంతతా
యతకీర్తిన్ దయఁజేయఁగా మనవి రా ♦ మా! దీనకల్పద్రుమా॥100

—* శివదర్శన సమయమున చెప్పిన పద్యము *—

శా॥ తీరెన్ బద్ధ శతాంకకల్పనము భా ♦ తి౯ శ్రద్ధను స్తాండవ
ప్రారంభోత్సవ వీక్షణాగత సు ♦ ర్వశ్రేణులన్ రాణులన్
జేరంబోయి సమస్కరించి సుగిలా ♦ శీర్వాదముల్ గాంచు మో
శ్రీరమ్యాశుకవిత్వదివ్యగ నా ♦ సీమంతినీకన్యకా॥

గద్య. ఇది శ్రీమద్గద ప్రలాస్థానవిద్వత్కవి
శతావధాని గాడేపల్లి వీర
రాఘవశాస్త్రికృత
దీనకల్పద్రుమ
శతకము
సంపూర్ణము

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

సలయువారు.

దేశ ఆనారా గా , గారు రక్షమ్మ , వినకో డ.

బ న పిస గాంగు